# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 15 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 15, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 12
PAGES


'బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలిస్తే రైతుబంధు రూ. 16వేలు వస్తది.. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయమవుతది.. ఏది కావాలో మీరే తేల్చుకోవాలె.. పాలకుర్తి పోరాటాల పురిటి గడ్డ.. ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలె' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏసీ రూముల్లో ఉండే వాళ్లు కావాలా? ఎప్పుడూ ప్రజల కోసం ఎండలో ఉండే ఎర్రబెల్లి కావాలా నిర్ణయించుకోవాలని సూచించారు. మంచి ప్రభుత్వం వస్తేనే ఐదేండ్లు ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల గుణగణాలను చూసి, అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్ర చూసి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకోని కాంగ్రెస్ అభ్యర్థులు ఇప్పుడొచ్చి ఏదో చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, కరోనా కష్టకాలంలో పాలకుర్తి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

- మహబూబాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ)



## ఎర్రబెల్లి గెలిస్తే
# రైతుబంధు 16 వేలు

కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయం

- ఏది కావాలో మీరే తేల్చుకోండి..
- దయాకర్‌రావును చెక్‌డ్యాంల రావు అంటం
- పాలకుర్తి పోరాటాల పురిటి గడ్డ
- నేను చెప్పిన విషయాలపై చర్చ పెట్టాలె
- ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలె..
- పాలకుర్తి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

5

- మంత్రి దయాకర్‌రావు పిలుపుతో 'లక్ష'ణంగా తరలివచ్చిన సకల జనులు
- మద్దతుగా బారులు కట్టిన కుర్రకారు.. జాతరను తలపించిన సభా ప్రాంగణం
- సభ గ్రాండ్ సక్సెస్.. బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్

- మధ్య పేజీలో

సీఎం కేసీఆర్‌కు పాలకుర్తి ప్రజల బ్రహ్మరథం

# అధినేతకు జన హారతి

తొర్రూరులో పాలకుర్తి నియోజకవర్గ సభకు పోటెత్తిన గులాబీదండు



పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరులో మంగళవారం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసి పోరాటాల పురిటిగడ్డ పాలకుర్తి పులకించిపోయింది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టగా, మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపుతో పోటెత్తిన అభిమానులు, ప్రజలను చూసి బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండింది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ఈలలు, చప్పట్లతో సభికుల నుంచి మద్దతు వెల్లువెత్తింది. పాలకుర్తి నియోజకవర్గ దారులన్నీ గులాబీమయం కాగా, సభావేదికపై కళాకారుల ఆటపాటలు, ప్రదర్శనలు కట్టిపడేశాయి.

- తొర్రూరు, నవంబర్ 14



పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

# ఎవుసమే తెలియదు.. గ్యారెంటీలా..?



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

- రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలా..
- మూడు గంటల కరెంటుతో పంటలు పండించాలా
- తెలంగాణ రాష్ట్రం అవసరం లేదట
- అవగాహన లేని వారికి పార్టీ పగ్గాలు
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం

12

# గిరిజన దొరసాని సీతక్క



పత్తిపల్లి గ్రామంలో మాట్లాడుతున్న రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి

- నేను పోటీలో ఉంటే ఇంత అక్కసా..?
- ఛత్తీస్‌గఢ్‌లో వేల కోట్లు దోచుకొని 30 నియోజకవర్గాల్లో డబ్బులు పంపిణీ
- ప్రజల ఆదరాభిమానాలే నా గెలుపునకు బలం
- బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- ములుగు మండలంలో ముమ్మర ప్రచారం

12